రచన :

# ఋణం ★

శ్రీ తమ్మిశెట్టి రామారావు.

అది పెద్ద దొంగల మడుం.

దాని మధ్యగానే జి. యన్. టి. రోడ్డు పోతుంది. దాని క్రిందుగానే వరాహానది పోతుంది. అక్కడి ప్రదేశమంతా చెట్లతో చీదరగావుంటుంది. రాత్రివూట చీకటి వ్యాపారాలన్నీ అక్కడే జరుగుతుంటాయి.

నిన్నటి నుంచీ ఆ మడుం దగ్గరే 'దొంగనోట్లు దొర బాబులు' చిత్రం షూటింగ్ జరుగుతోంది.

స్టంట్ సీన్‌లో రెండు - మూడు టేక్‌లు మాత్రమే అయ్యాయి. అంతదూరం నుంచి వచ్చిన పని ఇంకాపూర్తి కాలేదు.

అంతలో మబ్బు పట్టింది. సన్‌లైట్ ఫెయిలయ్యింది. నిన్నటి నుంచీ ఇదే చెడద. దాదాపు ఆరోజుకి షూటింగ్ ఆగిపోయినట్లే లెఖ్ఖ.

దొంగనోట్ల పంపిణీలు, దారి దోపిడీలు హెచ్చుగా ఆ మడుం దగ్గరే సాగుతూంటాయి. ఒక్కొక్కప్పుడు హత్యలూ, మానభంగాలూ కూడా జరుగుతుంటాయి. అందుకే దానికా పేరొచ్చింది.

సహజత్వం కోసం ఆ సీన్ అక్కడే తియ్యాలని ఆ చిత్రం డైరెక్టరు ప్రణాళిక వేసుకున్నాడు. సి. ఐ. డి. ఆఫీసర్‌కి దొంగనోట్ల ముఠాకి జరిగే స్టంట్ ఆ మడుం దగ్గరే చిత్రీకరింప బడుతుంది.

రేపటి చిత్రీకరణ గురించీ, ఔట్‌డోర్ షూటింగుల్లోని ఇబ్బందుల గురించీ డైరెక్టరూ, ప్రొడ్యూసరు మాట్లాడు కుంటున్నారు.

లైట్ బాయ్స్ ఇంకా ఆశగా సూర్యుని దిశగానే చూస్తున్నారు. మిగతా వాళ్ళంతా గందరగోళం చేస్తున్నారు. మేకప్ తీసేసుకుని వచ్చాడు హీరో శ్రీనాధ్. డైరెక్టరు అతని వంక ప్రశ్నార్థకంగా చూశాడు.

'సార్! ఈరోజు కూడ షూటింగ్ అయ్యేలా లేదు. మీరు పర్మిషన్ ఇస్తే మళ్ళీ ఒక పావుగంటలో వచ్చేస్తాను. ఇక్కడికి దగ్గర్లోనే నాకు చిన్నపని వుంది'.

'మబ్బు పట్టిందికదా! వర్షంకూడా వస్తుందేమో? బై-ది-బై మీరు తొందరగా వచ్చెయ్యాలి. పెందళాడే మనం బసకి చేరుకోవచ్చు'

'అలాగే సార్!'

బ్రీఫ్ కేస్ తీసుకుని కారువైపు నడిచాడు శ్రీనాధ్. కారుస్టార్ట్ చేసి అటుగా పోనిచ్చాడు.

అతని మనసు ఆనందగా వుంది.

తను ఈనాడు సినిమా హీరో కావడానికి కారకురాలు మాలతి. ఆపదలో ఆమె ఆదుకుంది. ఒక అనాధ ముష్టి పిల్లలో ఎంత త్యాగం!

సిగరెట్టు ముట్టించుకున్నాడు శ్రీనాధ్.

సిగరెట్టు పొగ తనచుట్టూ ఆవరించి నట్లే ఆలోచనల్లు ఆవరించాయి.

♦ ♦ ♦

శరవేగంతో వస్తున్న ఆర్టీసీ డీలక్స్ బస్ ఆ రైల్వే లెవిల్ క్రాసింగ్ గేటుకి అల్లంత దూరంలో కొచ్చి ఆగిపోయింది. అప్పుడా గేటు ముందు వాహనాల క్యూగాని, ఆ గేటు మూసిగాని లేదు. మరెందుకు ఆగిపోయిందో ఆతర్వాత తెలిసింది.

ఇంజన్ సడన్ గా చెడిపోయిందట.

పాసెంజర్లు వుస్సూరంటూ దిగారు. వేసవి కాలం. లోపల వుక్కగా వుంది మరి.

అంతలో ఒక కుంటి అమ్మాయి మరిగే తారు రోడ్డు మీదనే దేకుతూ బస్ వద్దకొచ్చింది బస్ ఆ చివరి నుంచి ఆ చివరి వరకూ దేకుతూ డబ్బులు అడుక్కుంటోంది, మధ్య-మధ్య ఇటూ అటూ పోయే లారీవాళ్ళు ఆమెకి డబ్బులు పడేసి మరీపోతున్నారు. ఆ పిల్లమీద జాలి కొద్దీ

శ్రీనాథ్ విసుగ్గా బస్ లోపలే కూర్చున్నాడు. అతనికి అవతల అర్జంటుపని వుంది.

'డిపోనుంచి బస్సొచ్చే దాకా ఇది కదల్దండి. దిగి కాసింతగాలి పీల్చుకోండి'', అంది శ్రీనాద్ ను వుద్దేశించి. ఇంక లాభం లేదనుకుని బ్రీఫ్ కేస్ తీసుకుని క్రిందికి దిగాడు శ్రీనాద్.

దూరంగా రైల్వే గేటు కనిపిస్తోంది ఏదో బండి వస్తున్నట్టుంది. అప్పుడే గేటు మూసేశారు. రెండు నిముషాల్లో వాహనాలన్నీ బంద్ అయిపోయాయి.


ఇందాకటి కుంటి అమ్మాయి దేకుతూ రైల్వే గేటు వద్దకి పోతోంది. శ్రీనాద్ కూడా ఆ గేటు వైపు నడిచాడు.

అనుకున్న టైంకి తను ఇంటర్వ్యూకి చేరగలడా? డిపో నుంచి బస్ ఎప్పుడొస్తుందో! డ్రైవరూ కండక్టరూ డిపోకి తెలియజేయడాని వెళ్ళట్టున్నారు

గోదావరి ఎక్స్‌ప్రెస్ పోగానే గేటు తీయబడింది వాహనాలకి ప్రాణాలొచ్చి కదులుతున్నాయి

శ్రీనాద్ కి దాహంగా వుంది. ఎడారిలో ఒయాసిస్సులా అక్కడొక కాఫీ పాక కనబడింది. అందులోకి చేరి మంచినీళ్ళు తాగి టీకి ఆర్డరిచ్చాడు. అంతలో ఆ కుంటి అమ్మాయి దేకుతూ ఆ పాకలోకొచ్చింది.

ఆమెతో కలిసి ఒక కుక్కపిల్ల కూడా వచ్చింది. ఆ అమ్మాయి రెండు గారెలు తీసుకుని ఆ కుక్క పిల్లకొకటి పడేసింది తనొకటి తింటూ శ్రీనాద్ వంక చూసింది.



ఎల్లప్పుడూ...

★ నోబల్, ★ రాము, ★ ఫోనిక్స్,
★ కూల్ టెక్స్, ★ లిమ్కా, ★ గ్రేస్,
★ లవ్ ఇన్ టోకియో, ★ హాంగ్ కాంగ్, ★ సఫైర్,
ఫైన్ బనియన్స్ మరియు కలర్ బనియన్లు వీటినే వాడండి.
ఆంధ్రప్రదేశంలోని అన్ని ప్రముఖ దుకాణాల్లోనూ దొరుకును

—————: తయారించువారు :—————

Phone: 22012

**Ramu Hosieries (Regd.)**

**Lakshminagar Main Road,**

**TIRUPUR - 638 602.**

'తమరు ఏవూరెళ్ళాలి బాబుగారూ?' అంది ఆకంఠంలో ఎంతో గౌరవం మిళితమై వుంది.

పాసెంజర్లు ఆరాలు తీయడం ఇటువంటి వాళ్ళకి అలవాటేమో అనుకున్నాడు శ్రీనాద్.

'హైదరాబాద్' అన్నాడు, ఆమెకి జవాబు చెప్పేంత అవసరం తనకి లేకపోయినా.

'అక్కడేం పని బాబుగారూ?'

'వెళ్ళేముందు పనయ్యేవరకూ చెప్ప కూడదు?'

'తమర్ని చూసి మొదట శోబన్ బాబను కున్నాను' ఈ కంటి పిల్లకి సినిమాల పిచ్చి కాబోలు ననుకున్నాడు. అయినా తను శోభన్ బాబులా అందంగా వున్నాడా? అందుకే ప్రై) చేసి వెళ్తున్నాడు. అదృష్టం ఎలావుంటుందో!

ఆ అమ్మాయి తన అందాన్ని ఎత్తిచూపి నందుకు లోలోన మురిసిపోయాడు శ్రీనాద్.

అందుకే ఆ అమ్మాయి వంక తేరపార చూశాడు.


ఆ ముఖంలో ఎంత ఆకర్షణ! ఆ కళ్ళు ఎంత పెద్దవి! చెవులకి కవరింగ్ రింగులు, క్లోజప్‌లో ఫోటో తీస్తే సినిమా హీరోయిన్‌లా వుంటుంది. వయసు పద్దెనిమిది దేళ్ళుంటాయి ఎత్తైన రొమ్ములచుట్టూ బిగించికట్టిన పైట బిగించి కట్టిన కచ్చాలోంచి బలిసిన తొడలు. దేకతూ నడవడంలో మోచేతులూ-మోకాళ్ళు (కంటి కాళ్ళు) కాయలు కాసాయి.

అంతలో గేటు మూసేయడంతో వాహ నాలు ఆగుతున్నాయి.

'ఆ కనబడే స్టేషను పేరేమిటి?' అడిగాడు చెప్పిందా అమ్మాయి.

'నీపేరేమిటి?'

చెప్పిందా అమ్మాయి.




మా ప్రత్యేక తయారింపులు

♦ 100% ట్యాగ్, ♦ చందా, ♦ చోనా,
♦ సురైబ్, ♦ టిట్ టాఫ్, ♦ మెక్కా,
♦ మున్నా.


పై సుదహరించిన బనియన్లను అతి నాజూకైన రీతులలో తయారిస్తున్నాము బనియన్లు కొనే టప్పుడు "ట్యాగ్" మార్కు వున్నదా అని చూచి కొనండి.

: తయారించువారు :

**TYAG KNITTINGS**
( Prop: S. Palanisami )
DEVANGAPURAM
TIRUPUR - 638 602.

★★

**GANDHI TEX**
15, B. S. S. Nagar, Devangapuram,
TIRUPUR - 638 602




ESTD 1959

మాచే తయారు చేయబడిన ఆర్ట్ సిల్కు జమకాళాలు, కాటన్ జమకాళాలు మరియు బెడ్ షీట్లు అత్యంత ప్రసిద్ధమైనది.

ఇవికాక కళ్యాణ మంటపాలకు కావలసిన హాల్ జమకాళాలు ఎంత పెద్దది కావలసినా మేము తయారించి ఇవ్వగలము. వీటి ఆర్డరు బుక్ చేయుటకు కమిషన్ పద్ధతిపైన ఏజెంట్లు కావలెను.

: తయారుచేయువారు :

**SUPREME TEXTILES - BHAVANI - 638 301**


'వస్తాను బాబుగారు!' కదిలిందా అమ్మాయి

'ఈ అమ్మాయి చూసుకోకుండా రోడ్డు మీద దేకుతుంది. ఏ లారీ క్రిందో పడిపోదూ'

హే భగవాన్! ఏమిటీ చెడుతలంపు. అనుకుంటూ శ్రీనాద్ కదిలాడు. అంతలో డిపో నుంచి బస్సొచ్చింది.

♦ ♦ ♦

ఆ కుంటి అమ్మాయి పేరు మాలతి. వూహ తెలిసిన దగ్గరనుంచీ ఆ గేటు దగ్గరే లారీల్ని, బస్సుల్ని అడుక్కుంటూ పెద్దదైంది. ఆమెకీ లోకంలో ఆత్మీయులుగాని, బంధువులుగాని లేరు. దాని ఆరో ప్రాణం కుక్కపిల్ల. దానితో తన మనసులోని వూహలూ కోరికలూ చెప్పుకుంటుంది. రాత్రి పూట కుక్క పిల్లే దానికి బాడీగార్డు

ఆ ప్రాంతంలో మాలతిని పల్కరించే వాళ్ళిద్దరే. గేట్ మెన్ దాదా సాహెబ్ ఒకడు. కాఫీకొట్టు చిలకమ్మ ఒకర్తి.

ఆత్మీయత పొంగినపుడు పల్కరిస్తాడు దాదా సాహెబ్. అవసరమొచ్చినపుడు పల్కరిస్తుంది చిలకమ్మ. వానొచ్చినా, వరదొచ్చినా మాలతి తలదాచుకోడానికి రెండే రెండు స్థలాలున్నాయి.

చిలకమ్మ కాఫీ కొట్టుకి మాలతి అప్పుడప్పుడూ మదుపు ఇస్తుంది. మాలతిని అందుకే ఆ పాకలో తల దాచుకోనిస్తుంది చిలకమ్మ. ఒక్కొక్కప్పుడు గాంగ్ మేన్ గంగన్న ఆ రాత్రికి చిలకమ్మతో వుంటాడు.

అప్పుడు మాలతికి కేబిన్ షెడ్డే గతి.

♦ ♦ ♦

మూణ్ణెళ్ళు గడిచాయి.

ఆ రోజు ట్రైన్ లో వెళ్తుంటే టి. టి. ఐ. ఆ వూరి ప్లాట్ ఫారం మీద దింపేశాడు శ్రీనాద్ ని. మరో రెండు నిముషాల్లో తన్ను వెక్కిరించుకుంటూ కదిలిపోయింది ట్రైన్. బండి కదిలినా చివరి కంపార్టుమెంటైనా ఎక్కుద్దామని ప్రయత్నించాడు శ్రీనాద్. కాని కుదరలేదు.

అతని అవసరం అటువంటిది మరి.

చేసేది లేక చేతులు నలుపుకుంటూ జేబులు తడుముకున్నాడు శ్రీనాద్. అతని చేతికి టెలిగ్రాం తగిలింది,

'రేపే షూటింగ్ ప్రారంభమవుతుంది. వెంటనే బయలుదేరి రావాలి'

సినిమా కంపెనీవాళ్ళు ఇచ్చిన టెలిగ్రాం అది.

పదేపదే చదువుకున్నాడు దాన్ని. కాని ఏం లాభం! ఎలా వెళ్ళాలి తను. టెలిగ్రాంనే చూస్తూ మురిసి పోయింది తనకి ఎవడో దుర్మార్గుడు తనని పుణ్యాం కట్టేసుకున్నాడు దోచుకున్నాడు.

తన చిన్ననాటి కలలు ఫలించబోయే ముందు ఎందుకిలా జరిగింది?

ఆందోళనగా ప్లాట్‌ఫారం అంతా తిరిగాడు శ్రీనాద్. అప్పుడే తెల తెలవారుతున్నట్టుంది.

'ఇదే స్టేషను?' అనుకుంటూ ప్లాట్‌ఫారం చివరి బోర్డువంక చూశాడు. పేరుకనబడింది.

శ్రీనాద్‌కి మెరుపులాంటి ఆలోచనొచ్చింది. అంతలోనే అభిమానం అడ్డుపడింది. మనసులో సంఘర్షణ బయలుదేరింది. క్షణం సేపు ఎటూ నిర్ణయించుకోలేక పోయాడు. అయినా ఆశ చంపుకోలేక పోయాడు.

స్టేషన్ మాస్టరు రూం వైపు నడిచాడు.

మరో రెండు గంటల్లో బండి వుందని తెలిసింది.

పట్టాల వెనక నడక సాగించాడు శ్రీనాద్, తన మీద ఆశలు పెట్టుకున్న తల్లి, చెల్లి గుర్తొచ్చారు. తల్లి వున్న ఆస్తితోనే డిగ్రీ చదివించింది తనని. తను, వుద్యోగస్థుడై చెల్లెకి మంచి వరుణ్ణిచూసి పెళ్ళి చెయ్యాలనుకున్నాడు. వుద్యోగాన్వేషణలో కాళ్ళు అరిగాయి సరదాగా నాటకాలు ఆడ్డం మొదలు పెట్టాడు. మంచిపేరు వచ్చింది. పెద్దలు ప్రోత్సహించారు. అవకాశం అందుబాటులో కొచ్చింది. తను ఒక సినిమా పబ్లిసిటీకి అప్లయిచేశాడు. తన ఫోటోల వివరాలు పంపాడు. తర్వాత ఇంటర్వ్యూకి పిలిచి మేకప్ టెస్ట్, స్క్రీన్ టెస్ట్ చేశారు. సెలక్టు అయ్యాడు తను. షూటింగ్ ప్రారంభించి కబురుచేస్తామన్నారు. కొంత అడ్వాన్సు ఇచ్చి అగ్రిమెంటు రాయించుకున్నారు.

సినిమా అంటే మాటలా! పెద్ద పెద్ద నటులకే కాల్ షీట్స్ గొడవలుంటాయి అనుకున్న మైంకి తను రంగంలో లేకపోతే అంతా తలక్రిందులౌతుంది.

(సశేషం)

అందానికి, మన్నికకు
రోజా


బనియన్లనే వాడండి
MADRAS KNITTING FACTORY
Tirupur - 638 604.